బొట్టు బిళ్లల్లో ఒదిగిన బాపు

కాకినాడ : బిక్కవోలు మండలం, బలభద్రపురానికి చెందిన కట్టా శ్రావ్య గాంధీ చిత్రపటాన్ని రంగురంగుల బొట్టు బిళ్లలతో తయారు చేసింది. 63,300 బొట్టు బిళ్లలను ఉపయోగించి ఏడురోజుల పాటు తయారు చేశానని తెలిపింది. దీన్ని కలెక్టర్ కృతికాశు క్లాకు అందించింది. ఈ చిత్రపటానికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, దార్ల బుక్ ఆఫ్ రికార్డ్స్, మేజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆక్సిజన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఎక్స్ ఫ్యాక్టరీ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇతర సంస్థల నుంచి జ్ఞాపికలు సర్టిఫికెట్స్ వచ్చాయని తెలిపారు.

కదం తొక్కిన అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

డిమాండ్లను నెరవేర్చాలని, సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీలు గురువారం తహశీల్దార్, ఐసిడిఎస్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. అధికారులకు వినతిపత్రాలు అందించారు. **కాకినాడ** ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. 3 నెలల జీతాలు తక్షణమే మంజూరు చేయాలని, సెంటర్ అద్దెలు, కూరగాయలు, పప్పు దినుసుల బిల్లులు విడుదల చేయాలని నినదించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి ఎం.రమణమ్మ, నగర కార్యదర్శి ఎమ్‌కె.జ్యోతి మాట్లాడారు. మూడు నెలలుగా జీతాలు రాక, సెంటర్ అద్దెలు చెల్లించలేక నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులు స్పందించి తక్షణమే జీతాలు విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరారు. మెర్జింగ్ సెంటర్లను విడదీయాలని, ప్రమోషన్లలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. 2021లో ట్రైనింగ్ నిమిత్తం చెల్లించవలసిన రుసుము విడుదల చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. అనంతరం సిడిపిఒ ఎ.విజయలక్ష్మికి వినతి పత్రం అందించారు. సిడిపిఒ మాట్లాడుతూ జీతాలు జిల్లా అధికారులు విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులు త్వరలోనే మంజూరు చేస్తామన్నారు. మెర్జింగ్ సెంటర్లను ఒక్కొక్కటిగా విడదీస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సరోజినీ, మున్నీ, నాగూర్, వసుధ, రమాదేవి, సత్యవాణి, హేమ, రమ, దీప్తి, పర్విన్, వెంకటలక్ష్మి, లతో పాటు సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు. **కరప** తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో పలువురు అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. వీరవేణి, ఎస్.వరలక్ష్మి, ఎం.భవాని మాట్లాడారు. ఎన్నికల ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణమ్మ మనోజ, కల్పలత, దైవ కుమారి ,భవాని ,సరోజినీ దుర్గ తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు ధర్నా చేశారు. 2017 నుంచి టిఎ బిల్లులు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో నీలపాల సూరిబాబు, ఎ.గంగాపార్వతి, ఎస్‌కె.సాయమ్మ, గంగాభవాని, పివి.లక్ష్మి, జి.గౌరీ, చక్రమ్మ పాల్గొన్నారు. **కోటనందూరు** తుని రూరల్, టౌన్ ఐసిడిఎస్ కార్యాలయాల వద్ద అంగన్‌వాడీ నాయకురాలు మేరీ సమాధానం, జి.రమణమ్మ, సుబ్బలక్ష్మి, వై.ధనలక్ష్మి, ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తొలుత నిరసన ర్యాలీ చేపట్టారు.

కాకినాడ అర్బన్ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల ధర్నా

తునిలో...

పెద్దాపురంలో..

కరపలో...

చేనేత కార్మికులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్

నేతన్నలకు అండగా నిలబడతా

జనసేన అధినేత పవన్ కళ్యాణ్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కష్టాల్లో ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి అండగా నిలబడతానని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రతికూల పరిస్థితుల్లో కష్టపడుతున్న చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి జనసేన ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు.వారాహి యాత్రలో భాగంగా రెండో రోజు గురువారం సాయంత్రం ఆయన గొల్లప్రోలు మండలం చేబ్రోలులో పట్టు రైతులు, చేనేత కళాకారులతో నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ఆత్మీయ సమావేశం జరిపారు. ఈ సందర్భంగా పట్టు పరిశ్రమ శాఖ సముదాయంలో పట్టుగూళ్లు, మల్బరీ తోటలను పరిశీలించారు. పట్టు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన ఆత్మీయ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పట్టు రైతులు, చేనేత కార్మికుల సమస్యలను తెలుసుకోవడం కోసమే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. మల్బరీ రైతులకు,చేనేత కార్మికులకు గిట్టుబాటు ధర రాకపోవడం దారుణమన్నారు. కష్టానికి తగిన ప్రతిఫలం కావాలని రైతులు, కార్మికులు అడుగుతుంటే ఈ ప్రభుత్వానికి పట్టదా అని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతకు పేటెంట్ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. జనసేన అధికారంలోకొస్తే రాష్ట్రంలో సిల్క్ సిటీగా చేనేతను చేస్తామన్నారు. జిఎస్‌టిలో వెసులుబాటు కల్పించే ప్రయత్నం చేస్తానన్నారు. పట్టు రైతులను ఆదుకుని దళారుల దోపిడీ లేకుండా చర్యలు తీసుకుంటా మన్నారు. వచ్చే ఎన్నికల్లో అందరూ ఆలోచించి జనసేనకు ఓటెయ్యాలని కోరారు. చట్టసభల్లో కాలు పెడితే పేదల జీవితాలను మారుస్తామన్నారు. జనసేన ప్రభుత్వం స్థాపిస్తే పేదల కోసమే పని చేస్తుందని స్పష్టం చేశారు. మోసగాళ్ల మాటలను నమ్మవద్దన్నారు. ప్రలోభాలను దాటి జనసేన ప్రభుత్వాన్ని స్థాపించేందుకు అందరూ సహకరించాలని,అందుకే ఈ వారాహి యాత్రని ప్రారంభించినట్లు తెలిపారు.తొలుత చేబ్రోలు గ్రామానికి చెందిన పలువురు పట్టు రైతులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్థానికంగా మార్కెటింగ్ సౌకర్యం లేక సుమారు 800 కిలోమీటర్లు దూరం వెళ్లి అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్,పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఎం. శేషు కుమారి తదితరులు పాల్గొన్నారు.

యాసలపు వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

కవి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, సిపిఎం నాయకులు యాసలపు సూర్యారావు 11వ వర్ధంతి సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల పోస్టర్‌ను సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోశ్యుల కృష్ణబాబు ఆవిష్కరించారు. సిపిఎం నాయకులు సిరపరపు శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం యాసలపు సూర్యారావు భవనంలో ఈ పోస్టరు ఆవిష్కరణ జరిగింది. అనంతరం గడిగట్ల సత్తిబాబు మాట్లాడారు. 18న ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కళారూపాల శిక్షణ ఉంటుందన్నారు. 20న సాహితీ స్రవంతి, యుటిఎఫ్ ఆధ్వర్యంలో కవితా గోష్ఠి నిర్వహిస్తామన్నారు. 21న సిఐటియు, యాసలపు సూర్యారావు భవన కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, 22న వర్ధంతి సభ నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు, ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీను, జి.రమణ, జి.సత్తిబాబు, ఆర్.వీర్రాజు, డి.కృష్ణ పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కృష్ణబాబు, సిపిఎం నాయకులు

కరప ఎంపిడిఒగా అప్పారావు

ప్రజాశక్తి -కరప

కరప ఎంపిడిఒగా కె.అప్పారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఎంపిడిఒ కె.స్వప్న కాకినాడ రూరల్‌కు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కసింకోట మండలం ఇఒపిఆర్‌డిగా పనిచేసిన అప్పారావు ఉద్యోగోన్నతిపై ఎంపిడిఒగా నియమితులయ్యారు. ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. సూపరింటెండెంట్ భీమశంకర్, కార్యాలయం సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు.

భీమేశ్వరరావు లేని లోటు తీర్చలేనిది

ప్రజాశక్తి - కాజులూరు

కాజులూరు మండలం శీల గ్రామానికి చెందిన దడాల భీమేశ్వరరావు మృతి శీల గ్రామానికి తీరని లోటు అని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దడాల భీమేశ్వరరావు అందరినీ చిరునవ్వుతో పలుకరించేవారన్నారు. 20 ఏళ్ల క్రితం ఉధృతంగా సాగిన కూలి పోరాటాలలో ఆయన భాగస్వామ్యం అయ్యారన్నారు. అనేకసార్లు కార్యకర్తలకు భోజనాలు ఇంట్లోనే వండి వండించిన మహా మనిషని అన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆయనతో మంచి స్నేహబంధం ఉందన్నారు. పంచాయతీ ప్రెసిడెంట్‌గా, మంజూరు సొసైటీ అధ్యక్షులుగా సేవలందించారన్నారు. గ్రామంలోనే కాక మండలంలో మంచి మానవత్వం ఉన్న వ్యక్తిగా అందరికీ తెలుసు అన్నారు పంచాయతీ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు దగ్గరుండి సిబ్బందితో అన్ని పనులు ఆయనే చూసుకునేవారన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రజల మన్ననలు పొందరిని నిస్వార్థంతో నైతిక విలువలతో ఆయన పని చేశారని వారు కొనియాడారు. ఇప్పటికీ ఆయన గ్రామంలో చేసిన పనులు చిరస్థాయిగా ఉన్నాయని అన్నారు ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం తాళ్ళరేవు మండల కార్యదర్శి అదృష్టదీపుడు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఎపిలో మన పార్టీ పరిస్థితి కూడా రుతుపవనాల్లాగే ఉంది సార్..!!

రెగ్యులర్ చేయాలని మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ

మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది అందర్నీ రెగ్యులర్ చేయాలంటూ కారికులు గురువారం ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ జగన్ అధికారంలోకొచ్చిన వారం రోజుల్లోగా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీ నాలుగేళ్లయినా అమలు కాలేదన్నారు. కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయం కొద్ది మంది కార్మికులు, ఉద్యోగులకు మాత్రమే ఉపయోగపడుతుందన్నారు. లక్షలాదిగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోరింగ్ కార్మికులు, ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేసి ముఖ్యమంత్రి హామీ నిలబెట్టుకోవాలన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, ఆప్కాస్ డ్రైవర్లు ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ ఇప్పించాలని, క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 జీతం చెల్లించాలన్నారు. వారాంతపు సెలవులు, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులకు యూనిఫారం, సబ్బులు, నూనె, చెప్పులు, టవల్స్ వంటివి అందించాలన్నారు. కోవిడ్ కాలంలో పనిచేసిన స్పెషల్ శానిటేషన్ వర్కర్స్‌ను ఆప్కాస్‌లో చేర్చాలని, తొలగించినన కార్మికులకు కాంట్రాక్ట్ పనుల్లో అవకాశం కల్పించాలన్నారు. పిఎఫ్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని కోరారు. సిఐటియు నగర ఉపాధ్యక్షుడు మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ కాకినాడ నగరంలో పారిశుద్ధ్య కార్మికులపై పని ఒత్తిడి తగ్గించాలని, అనారోగ్యం వచ్చినప్పుడు జీతంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని కోరారు. కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించి హక్కులు సాధించుకోవాలన్నారు. అనంతరం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్,ఆప్కాస్ డ్రైవర్స్, క్లాప్ డ్రైవర్స్ తదితర సంఘాల తరపున జలగడుగుల శ్రీనివాస్, భవిరిశెట్టి గురుమూర్తి, దానయ్య, నక్కా సత్యనారాయణ, మంగారావు, మందపల్లి సూర్య ప్రకాష్, ఫణి, బండి వెంకటేశ్వరరావు, టి.గంగాధర్, టి.సూరిబాబు, కె.దుర్గబాబు, సిహెచ్.రాజు, శేషు తదితరులు పాల్గొన్నారు. అలాగే గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. సిఐటియు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

కాకినాడ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధన్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు, సిబ్బంది

గొల్లప్రోలులో...

నాటు సారాపై ఉక్కు పాదం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లాల నాటుసార తయారీ అమ్మకాలపై ప్రత్యేక కార్యచరణతో ముందుకు సాగుతూ ఉక్కు పాదం మోపాల చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఇబి అధికారి ప్రేమ్ కాజల్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులపై దృష్టి సారించాలన్నారు. నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం సరఫరాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు..దర్యాప్తు పూర్తయిన కేసుల్లో ఆలస్యం చేయకుండా చార్జిషీట్లు వేసి కోర్టుకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇబి ఎస్పి సిహెచ్.అజయ్‌కుమార్‌సింగ్, పి.సునీల్‌కుమార్, సిఐలు పాల్గొన్నారు.

వైద్యానికి మొదటి ప్రాధాన్యత

ప్రజాశక్తి - ఏలేశ్వరం

వైసిపి ప్రభుత్వం వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ఎంఎల్‌ఎ పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రిలో ఎక్స్ రే సెంటర్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ వైద్యం అందేలా సిఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. అందులో భాగంగానే ఆసుపత్రుల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేస్తున్నారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి వైద్యం అందించేలా చర్యలు చేపట్టారన్నారు. అనంతరం జగనన్న ఆణిముత్యాలు పేరుతో మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ జువ్వెన వీర్రాజు, వైద్యులు శైలజ, చిన్నారావు, సౌజన్య పి.మధు ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

మాజీ ఎంపీ తోట నరసింహం

ప్రజాశక్తి - గండేపల్లి

ప్రాణం ఉన్నంత వరకు నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కషి చేస్తానని మాజీ మంత్రి, కాకినాడ మాజీ ఎంపీ తోట నరసింహం తెలిపారు. గురువారం గండేపల్లి మండలం ఎన్‌టి రాజాపురంలో పరిమి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన గెస్ట్ హౌస్ వద్ద నియోజకవర్గ, మండల అనుచర గణంతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తోట నరసింహం ముందుగా తన ముఖ్య అనుచరుడు రామకుర్తి శ్రీరామచంద్రమూర్తి పుట్టిన రోజును నిర్వహించారు. అతనితో కేక్ కట్ చేయించి స్వీట్స్ పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి జగన్ తగిన గుర్తింపు ఇస్తారన్నారు. రాబోయే ఎన్నికల్లో రెండోసారి ముఖ్యమంత్రిగా గెలుపు ఖాయమన్నారు. వైఎస్ఆర్ నాయకత్వం నుంచి తాను పనిచేశానని గుర్తు చేశారు. 2004 నుంచి అనుచర నాయకత్వం తనవెంటే ఉండటం ఆనందంగా ఉందన్నారు. తన కుమారుడు రాంజీ ఎప్పటికప్పుడు నియోజవర్గంలో ఆపదలో ఉన్న వారిని పరామర్శించేందుకు వెళ్లాడన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిన్ని సత్యనారాయణ, రామకుర్తి మూర్తి, పరిమి వెంకటేశ్వరరావు, అత్తులూరి సాయి బాబా,తొండాపు రమణారెడ్డి, సానిపిని తారకం, పరిమి గోవిందరాజు, పలికేల గంగరాజు, రామకుర్తి జగాలు, గపూర్, ఎం.సుబ్బారావు, యు.రాం బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామచంద్రమూర్తికి కేకు తినిపిస్తున్న మాజీ ఎంపీ తోట నరసింహం

విశ్రాంత ఉద్యోగుల సేవలు అమూల్యం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

సక్రమంగా సద్వినియోగం చేసుకుంటే విశ్రాంత ఉద్యోగులు సమాజానికి చక్కని సంపద అవుతారని ప్రతిపాడు ఎంఎల్‌ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. గురువారం విశ్రాంత ఉద్యోగుల భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వినియోగించుకుని ప్రభుత్వం, ప్రస్తుత ఉద్యోగులు సమాజాన్ని మరింత అభివృద్ధి పదంలోకి నడపొచ్చన్నారు. విశ్రాంతి ఉద్యోగులు సంఘంగా ఏర్పడి సొంత నిధులతో భవనం నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. భవనంలో ఫర్నిచర్‌కు తన వంతు సాయంగా రూ.లక్ష అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆలమండ చలమయ్య, శిడగం వెంకటేశ్వరరావు, బొదిరెడ్డి గోపి, సుంకర రాంబాబు, మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు వుద్దగిరి సోమరాజు, ఎండి ఇబ్రహీం ఖాన్, జలారుద్దీన్, మెతకాని రాంబాబు తదితరులు ఉన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని తిరుమాలిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు హెల్పింగ్ యూత్ సభ్యులు చేయూతను అందించారు. వడ్డీ రాజబాబు, వడ్డీ దుర్గలకు చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమై వీధిన పడ్డారు. వారిఇక వంట సామగ్రి, బియ్యం, కిరాణా సరుకులు, కూరగాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు జి.సుబ్రహ్మణ్యం, పోక వెంకటేష్, కోరుకొండ సాయి సంజయ్, అంజూరి రాంబాబు, ఎస్ కే ఆలీషా, మద్దుల స్వరూప్ పాల్గొన్నారు.

జగన్నాథపురంలో 'గడప గడపకూ'

ప్రజాశక్తి - కోటనందూరు

జగన్నాథపురంలో 2వ రోజు గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమాన్ని రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా కుమారుడు దాడిశెట్టి శంకర్ మాలిక్ ప్రారంభించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వారి అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లగుడు శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ గొర్ల రామచంద్రరావు, లోవ దేవస్థానం చైర్మన్ గొర్ల అచ్చిన్నాయుడు, సర్పంచ్ ఉపేంద్ర, వైస్ ఎంపిపి బంటుపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి రాజాకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి - కోటనందూరు

కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజాకు కార్మికులు పుష్పగుచ్ఛాన్ని అందించి కృతజ్ఞతలు తెలిపారు. 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు ఉద్యోగులుగా తుని ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. మంత్రి రాజా మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - కోటనందూరు

తుని పట్టణంలో జరుగుతున్న డిఆర్‌ఎఫ్ క్రికెట్ టోర్నీలో ఆడేందుకు అల్లిపూడి క్రీడాకారులకు వైసిపి మండల కన్వీనర్ చింతకాయల చినబాబు, వైస్ ప్రెసిడెంట్ చింతకాయల చిట్టిబాబు క్రీడాదుస్తులను ఉచితంగా పంపిణీ చేశారు. మంత్రి రాజా ఆధ్వర్యంలో ఈ టోర్నీ నిర్వహిస్తున్నారన్నారు. కెప్టెన్ అంకమ రెడ్డి సాయి, సభ్యులు పాల్గొన్నారు.

భూ రీసర్వే పరిశీలన

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

మండలంలోని కొమరగిరిలో జరగుతున్న భూ రీసర్వేను ఆర్‌డిఒ ఎన్‌వివి.సత్యనారాయణ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కారాన్నికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రీసర్వే చేపట్టిందన్నారు. కాకినాడ రెవెన్యూ డివిజన్‌లోని 122 గ్రామాల్లో రీసర్వే పూర్తయిన నేపథ్యంలో సరిహద్దు రాళు పాతాలన్నారు. రీసర్వేను వేగవంతం చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. మండలంలో 16 గ్రామాలకు 13 గ్రామాల్లో రీసర్వే పూర్తయ్యిందన్నారు. ఆర్‌డిఒ వెంట తహశీల్దార్ జివిఎస్.ప్రసాద్, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

వృద్ధులను వేధించడం నేరం

ప్రజాశక్తి - కాకినాడరూరల్

కని,పెంచిన తల్లిదండ్రులను వద్ధాప్యంలో ఆదరించకపోవడం చట్టరీత్యా నేరమని సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణరాజు అన్నారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీ అడబాల ట్రస్ట్ కార్యాలయంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ నిమిత్తం 2007లో కేంద్ర ప్రభుత్వం ఒక చట్టాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. ఈ చట్ట ప్రకారం వారు సాధారణ జీవితం గడిపే విధంగా పిల్లలు, బంధువులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, చింతపల్లి సుబ్బారావు, ఎస్.శ్రీనగేష్, రాజా పాల్గొన్నారు.

ఘనంగా ఎంపిడిఒ అనుపమ పుట్టినరోజు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు ఎంపిడిఒ ఎం.అనుపమ పుట్టినరోజు వేడుకలను ఎంపిపి రాయుడు సునీత, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి రాయుడు సునీత ఎంపిడిఒకు పుష్పగుచ్ఛం అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు ఎంపిడిఒకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, ఎంపిటిసి సభ్యులు రచ్చ ముత్యాలు, సూపరింటెండెంట్ మోహన్‌కృష్ణ, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బాలికపై అత్యాచారం

ప్రజాశక్తి-రాజానగరం

ఏడేళ్ల బాలికపై ఒక కామాంధుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలికకు తీవ్ర రక్తస్రావం కావడంతో ఆసుపత్రికి తరలించారు. దీనిపై బంధువులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. రాజానగరం జాతీయ రహదారి పక్కన కాలనీలో దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు. తల్లిదండ్రులు పనిలోకి వెళ్లడంతో వీరిద్దరూ ఇంటి బయట ఆడుకుంటున్నారు. వీరి ఇంటి సమీపంలో నివాసం ఉంటున్న షేక్ మీరావల్లి గురువారం రాత్రి ఆడుకుంటున్న అక్కచెల్లెళ్లకు అన్నం పెడతానని ఇంటికి తీసుకుని వెళ్లాడు. అక్కపై అత్యాచారానికి ప్రయత్నించడంతో ఆమె భయపడి పారిపోయింది. వెంటనే ఏడేళ్ల చెల్లిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. చిన్నారికి తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానికులు గమనించి రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. షేక్ మీరావల్లిది ద్వారపూడి గ్రామం. అతడికి ఇద్దరు పిల్లలు, భార్య స్థానిక సచివాలయంలో వాలంటీర్‌గా పని చేస్తోందని స్థానికులు తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

800 కేజీల పిడిఎస్ బియ్యం స్వాధీనం

రాజమహేంద్రవరం : కొవ్వూరు మండలం కాపవరంలో 800 కేజీల పిడిఎస్ బియ్యం తరలిస్తున్న ఆటోను సీజ్ చేసినట్లు రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.కుమార్ తెలిపారు. రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాల్లో చౌక బియ్యం అక్రమ నిల్వలు, అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుందన్నారు. ఈ తనిఖీల్లో కార్యాలయ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, జియాలజిస్ట్ లక్ష్మీనారాయణ, హెడ్ కానిస్టేబుల్ జీవానందం, కానిస్టేబుల్ పోలకుమార్ పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

రామచంద్రపురం : రామచంద్రపురం పట్టణంలో జరిగిన దొంగతనం కేసులు ఛేదించారు. మాచవరం గ్రామానికి చెందిన నల్లమిల్లి దారా రెడ్డి అనే వ్యక్తి బ్యాంకు నుంచి డ్రా చేసుకున్న నగదును దొంగలు అపహరించగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రామచంద్రపురం ఎస్ఐ డి.సురేష్ బాబు సిఐ దుర్గారావు ఆధ్వర్యంలో దొంగలను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ పోలీస్ కార్యాలయంలో డి.ఎస్.పి టిఎస్ ఆర్కే ప్రసాద్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ చెందిన ముకేష్ కుమార్, రోహిత్ కుమార్ దొంగతనానికి పాల్పడి దారా రెడ్డి బండి డిక్కీలో ఉంచిన 3.55 లక్షలు నగదు అపహరించారని తెలిపారు. సిసి కెమెరాలు ఆధారంగా వేగంగా నిందితుల్ని అరెస్ట్ చేశామని ఆయన వివరించారు. నిందితులు తాపేశ్వరం వద్ద ఒక ఇల్లు అద్దెకు తీసుకున్నారని తెలిపారు. గురువారం పసలపూడి వద్ద పోలీసు తనిఖీలు నిర్వహిస్తుండగా వీరిని గుర్తించి అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు.

పంట కాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహం

సామర్లకోట రూరల్ : సామర్లకోట మండలం వికె.రాయపురం - మాధవపట్నం వెళ్లే కెనాల్‌రోడ్డులోని పంటకాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. మహిళ వయస్సు 55 ఏళ్లు ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతురాలి శరీరంపై నీలం రంగు జాకెట్టు, నలుపు, గులాబీ రంగు చీర ధరించి ఉన్నారు. గల లేదు ఉంది. సమాచారం అందుకున్న సామర్లకోట ఎస్ఐ టి.సుమన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. తెలిసిన వారు 9440796568, 7013004400 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

సారా బట్టీలపై దాడి

పెద్దాపురం : దివిలి గ్రామంలోని సారా బట్టీలపై గురువారం ఎస్ఇబి సిఐ కెవి.స్వామి ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదు లీటర్ల సారాతో ఒకరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఎస్ఇబి ఎస్ఐ వై.నాగేంద్రప్రకాష్ తెలిపారు. అనంతరం దివిలి గ్రామంలో నిర్వహించిన పరివర్తన కార్యక్రమంలో ప్రజలకు సారా అనర్థాలపై అవగాహన కల్పించామన్నారు.

మత్స్యకారుడు గల్లంతు

యు.కొత్తపల్లి : అమీనాబాద్ హార్బర్ నుంచి గురువారం ఉదయం చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు గల్లంతయ్యాడని స్థానిక మత్స్యకారులు తెలిపారు. గంటి ప్రభుదాసు బోట్‌లో నలుగురు మత్స్యకారులు వేటకు వెళ్లారు. తిరిగి వస్తున్న సమయంలో బోట్ ప్రమాదానికి గురైంది. ముగ్గురు మత్స్యకారులు సురక్షితంగా రాగా ఎజ్జల అప్పారావు(60) గల్లంతయ్యాడు తెలిపారు. తోటి మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

యానాం : స్థానిక జిఎంసి బాలయోగి వారధి సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం గురువారం లభ్యమైనట్లు ఎస్ఐ శివ నూకరాజు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి చామనచాయ రంగులో ఉన్నాడని తెలిపారు. తెలుపు రంగు చొక్కా ధరించాడని, ఐదున్నర అడుగుల ఎత్తు ఉంటాడని మతదేహాన్ని జిజిహెచ్ మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. సన్ స్ట్రోక్ కారణంగా మతి చెందినట్లు గుర్తించారు. వివరాలు తెలిస్తే యానాం పోలీస్ స్టేషన్ 0884 2321233 నెంబర్ కి సమాచారం అందించాలన్నారు.

నాటికలతో సమాజం ప్రభావితం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నాటికలు సమాజాన్ని ప్రభావితం చేస్తాయని యంగ్మెన్స్ హ్యాపీ క్లబ్ అధ్యక్షుడు దంటు భాస్కరరావు అన్నారు. కాకినాడ యంగ్మెన్స్ హ్యాపీ క్లబ్‌లో కాకినాడ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటిక పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. గురువారం టిజె.రామనాథం కళా ప్రాంగణాన్ని దంటు ప్రారంభించారు. ఈ సందర్భంగా

విశ్వమా నీ ఖరీదు ఎంత? నాటికలో సన్నివేశం

రామనాథం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యంగ్మెన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు పివి రావు, ప్రధాన కార్యదర్శి ముంజులూరు విశ్వేశ్వరరావు, ఇంకా నాయకులు డాక్టర్ సి.స్టాలిన్, కాకినాడ సిపోర్ట్ సిఇఒ మెర్ల మురళీధర్, నాగిరెడ్డి సతీష్, మార్ని జానకిరామ్‌చౌదరి, చింతపల్లి సుబ్బారావు, కె.కృష్ణారావు, ఎన్‌ప్రభువాస్ తదితరులు పాల్గొన్నారు. నాటక రంగంలో ఎంతో ప్రాధాన్యత ఉన్న కాకినాడ నగరంలో నాటక ప్రదర్శన నాటక ప్రదర్శనలు నిర్వహించడం ఆనందకరమని దంటు పేర్కొన్నారు. మొదట ప్రదర్శనగా విశాఖ తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో 'నిశ్శబ్దమా నీ ఖరీదు ఎంత' అనే నాటికను ప్రదర్శించారు. పిటి మాధవ్ రచన చేయగా వలసాని కృష్ణ ప్రసాద్ దర్శకత్వం వహించారు. వివాహేతర సంబంధాల వల్ల కుటుంబ వ్యవస్థ ఎలా నాశనం అవుతుందో ఈ నాటకంలో చూపారు. అనంతరం నటుడు దర్శక ప్రముఖ వైఎస్.కృష్ణేశ్వరావును ఘనంగా సత్కరించారు. రెండో ప్రదర్శనగా పొన్నూరు నిడుబ్రోలు వారి రసరంజని ఆధ్వర్యంలో 'కాపలా' అనే నాటికను ప్రదర్శించారు. దీనికి

కాపలా నాటికలో ఓ సన్నివేశం

ఎల్లాప్రగడ భాస్కరరావు రచన చేయగా జీవి మనోహర్ మూల కథను అందించారు. వైఎస్.కృష్ణేశ్వరావు దర్శకత్వం వహించారు. సమాజంలో ఎంతో ఉన్నతమైన వ్యక్తులు కూడా కొన్ని అనివార్య పరిస్థితుల్లో తప్పులు చేస్తూ ఉంటారు. వ్యక్తులకు వ్యవస్థలకు ఎంతటి కాపలా ఏర్పాటుచేసిన నేరాలు జరుగుతూనే ఉన్నాయనే ఇతివృత్తంతో ఈ నాటిక సాగింది.

ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు ప్రణాళిక : సిఐ

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - కోటనందూరు

తుని పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సిగ్నల్ వ్యవస్థను రూపొందించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని తుని పట్టణ సిఐ ఎం.నాగ దుర్గారావు తెలిపారు. ప్రజాశక్తి దినపత్రికలో ఈ నెల 14న 'తుని పట్టణంలో కానరాని ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాదరాజుతో మున్సిపాలిటీ కార్యాలయంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నాగ దుర్గారావు మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఇప్పటికే తుని మార్కెట్ యార్డ్ సమీపంలో రోడ్డుపై వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్న వారిని ఖాళీ చేయించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తున్నామని అన్నారు. గొల్ల అప్పారావు సెంటర్, రామా టాకీస్ మార్కెట్ యార్డ్ సెంటర్ రామా టాకీ సెంటర్ వద్ద పోలీసులతో ట్రాఫిక్కు క్రమబద్ధీకరిస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాద్‌రాజు మాట్లాడుతూ ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తున్న ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యలపై సోషల్ మీడియాలో కొంత మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇది సరైన విధానం కాదని ప్రజలు సహకరించాలని ఆయన

కోరారు. తప్పుడు ప్రచారం చేస్తున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ నాగదుర్గారావు హెచ్చరించారు.

ఆదిత్య యూత్, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య యూత్ రెడ్ క్రాస్ యూనిట్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. 268 మంది విద్యార్థులు, కాలేజ్ యాజమాన్యం పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి అనుమతి ఇచ్చిన కళాశాల యాజమాన్యానికి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డికి యూత్ రెడ్ క్రాస్ వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ రెడ్ క్రాస్ ప్రొఫెసర్ కోఆర్డినేటర్ పి.శివకుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సంవత్సరంలో కనీసం రెండు సార్లు రక్తదానం చేయొచ్చన్నారు.

నీట్‌లో సత్తా చాటిన ప్రసన్న

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం పెద్దబ్రహ్మదేవం గ్రామానికి చెందిన తాడాల ప్రసన్న లక్ష్మి సత్య నీట్‌లో సత్తా చాటింది. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 12,255వ ర్యాంక్, లోకల్ కేటగిరీలో 1,419 ర్యాంక్ సాధించింది. 720 మార్కులకు 634 మార్కులు సాధించింది. మొదటి ప్రయత్నంలో మంచి ర్యాంక్ సాధించినప్పటికీ మరింత పట్టుదలతో చదివి మెరుగైన ర్యాంక్ సాధించి అత్యుత్తమ కళాశాలలో చేరుతున్న అర్హత సాధించడం ఆనందంగా ఉందని సత్య తెలిపింది. సత్య తండ్రి వీరవెంకట సత్యనారాయణ ప్రయివేట్ ఉద్యోగి కాగా తల్లి వెంకటలక్ష్మి గృహిణి. తల్లిదండ్రులు, బాబాయ్ సత్తిరాజు ప్రోత్సాహంతో ఈ ఘనత సాధించానని ఆమె తెలిపింది. ఆమెను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ చైర్మన్ దవులూరి దొరబాబు, జాతీయ ఉపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ, పెద్దబ్రహ్మదేవం వార్డ్ సభ్యురాలు తోటకూర దుర్గా లక్ష్మి తదితరులు అభినందించారు.

శ్రమజీవికి దన్నుగా శ్రీశ్రీ సాహిత్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

శ్రీశ్రీ సాహిత్యం శ్రమజీవికి వెన్నుదన్నుగా నిలిచిందని సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోస్యుల కృష్ణబాబు అన్నారు. సాహితీ స్రవంతి, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో స్థానిక యానవుల సూర్యారావు భవనంలో గురువారం ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రొంగల వీర్రాజు అధ్యక్షతన జరిగిన శ్రీశ్రీ 40వ వర్ధంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. శ్రమజీవులకు అండగా తెలుగు సాహిత్యాన్ని కొత్త పుంతలు తొక్కించిన మహాకవి శ్రీశ్రీ అన్నారు. ఆయన యువ కవులకు మార్గ నిర్దేశకులయ్యారన్నారు. తొలుత శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభలో దారపురెడ్డి కృష్ణ, మండెన సత్తిబాబు, దారపు రెడ్డి సత్యనారాయణ, సిరపరపు శ్రీనివాస్, నీలపాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

యువగళంలో పాల్గొన్న జ్యోతుల నవీన్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రలో టిడిపి కాకినాడ పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పాల్గొన్నారు. ఈ పాదయాత్ర కోస్తా ఆంధ్రలోకి ప్రవేశించింది. ఇప్పటికే 124, రోజులు, 44, నియోజకవర్గాలు, 108, మండలాలు, 943, గ్రామాలు, సుమారు 1600 కిలోమీటర్లు పూర్తిచేసుకుందని ఆయన తెలిపారు. ఈ యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిఇఒకు గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం.గంగ సూరిబాబు మాట్లాడారు. పాఠశాలలు ప్రారంభమైనా నేటికీ చాలా పాఠశాలలకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, విద్యా కానుక కిట్లు ఇంకా అందలేదన్నారు. కావున అన్ని పాఠశాలకు విద్యా కానుక కిట్లు అందించాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా హక్కు చట్ట ప్రకారం ప్రయివేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ అమ్మకాలు చేయకూడదన్నారు. కాని ఇక్కడ అమలు కావట్లేదన్నారు. తమ పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు కొనాలని

వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. వెంటనే ఇలాంటి పాఠశాలలపైనె చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దినేష్ కుమార్, నగర ఉపాధ్యక్షుడు సాహిత్ తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులో అర్జీల పరిష్కారం

ప్రజాశక్తి - కాకినాడ

రెవెన్యూ సేవలు, ప్రజా అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశంలో ఆర్‌డిఒ ఎస్‌వివి.సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో డివిజన్‌కు సంబంధించిన వివిధ రెవెన్యూ అంశాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రక్రియ డివిజన్ మొదటి దశలో 113 గ్రామాల్లో పూర్తి అయ్యిందన్నారు. రెండవ దశ రీసర్వేకి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా జగనన్నకి చెబుదాం స్పందన ప్రజా సమస్యల పరిష్కారానికి వచ్చే దరఖాస్తులపై నిర్ణీత గడువులో చర్యలు తీసుకోవాలన్నారు. కాకినాడ ఎడిబి రోడ్డు

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

విస్తరణ కోసం చేపట్టిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాల న్నారు. రైతాంగానికి అవసరమైన కౌలు హక్కు పత్రాలు సిద్ధం చేయాలన్నారు. సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు, కోర్టు కేసులు తదితర రెవెన్యూ అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు, డిటిలు, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, పరిపాలనాధికారి జి.వరహాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులను ఆదరించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి కుటుంబంలో వృద్ధులను ఆదరించటం ద్వారా సమాజ గౌరవాన్ని నిలపాలని వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు భట్టిమూడి సూర్యనారాయణమూర్తి అన్నారు. ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో జరిగిన అవగాహన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. వృద్ధుల సంక్షేమాన్ని, వేధింపుల నివారణను ఐక్యరాజ్య సమితి ప్రణాళికలో చేర్చిందన్నారు. భారతదేశంలో 16 సంవత్సరాలుగా, రాష్ట్రంలో 12 సంవత్సరాలుగా ఈ అవగాహన దినోత్సవ సదస్సుల నిర్వహిస్తున్నా న్నారు. ఈ సదస్సులో ఎం.భాస్కరరావు, కె.సుధాకర్, బి.శ్యామల, పి.సూర్యనారాయణ, ఐ.సాగర్,

సదస్సులో ప్రసంగిస్తున్న సూర్యనారాయణమూర్తి

బి.సుజాత, ఎస్.మాధవి, జి.సూర్యకుమారి, ఎం.పద్మ తులసి, ఐవి.రమణమ్మ డి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పైపులైనుతో పుష్కలంగా తాగునీరు

తాళ్లరేవు : ప్రతి కుటుంబానికి పుష్కలంగా తాగునీరు అందించడానికి మండల పరిషత్తు, పంచాయతీ నిధులతో పైపులైన్ నిర్మాణం చేపడుతున్నట్లు ఎంపిపి రాయుడు సునీత అన్నారు. కోరంగి పంచాయతీ పెదబొడ్డు వెంకటాయపాలెంలో ఓఎన్‌జిసి సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన వాటర్ ట్యాంకుకు, పైపులైన్ పనులకు ఎంపిపి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ నుంచి రూ. 15 లక్షలు, కోరంగి గ్రామపంచాయితీ 15 ఆర్థిక సంఘం నుంచి రూ.8 లక్షల నిధులతో రోడ్డు చిన్న వెంకటాయపాలెం నుంచి చెరువు వద్ద నుంచి బైపాస్ మీదుగా పైపైన్ నిర్మాణం చేస్తున్నట్లు ఆర్డబ్ల్యుఎస్ ఎ.ఈ. ఈ. మారుతీ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెయ్యల మంగేష్, ఎంపిటిసి సభ్యులు పోసియ్య, రత్నకుమారి, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, గ్రామ కమిటీ కన్వీనర్ మల్లాడి శ్రీనివాస్, కోరంగి ఉపసర్పంచ్ కామాడి భైరవమూర్తి, పెయ్యల శ్రీనివాస్, డి.కాటవేణి పాల్గొన్నారు.

నిలిచిన పనులపై దృష్టి పెట్టండి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

స్మార్ట్ సిటీలో నిలిచిపోయిన పనులను సకాలంలో పూర్తి చేసేలా కాంట్రాక్టర్లు దృష్టి పెట్టాలని కాకినాడ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల సూచించారు. గురువారం కాంట్రాక్టర్లతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పాఠశాలలు, పార్కులు, కెఎంసి భవనం, కన్వెన్షన్ స్టేడియం, గోదావరి ఫైన్స్ సెంటర్, స్కేటింగ్ రింగ్, జిమ్‌ల పనుల పురోగతికి సంబంధించి ఆరా తీశారు. వాటిపై దృష్టి పెట్టాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

ప్రజాశక్తి - గండేపల్లి

రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని యల్లమిల్లిలో ఉన్న జెట్టి గ్రానైట్స్ అధినేత శివకుమార్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. తునికి చెందిన మదర్ చైల్డ్ సెంటర్ ఆధ్వర్యంలో డాక్టర్ డి.శివ సప్తగిరి సిబ్బంది కలిసి దాతల నుంచి రక్తాన్ని సేకరించారు. సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తలసేమియా బాధితులకు రక్తం ఎక్కువగా అవసరం అవుతుందన్నారు. ఇలాంటి రక్తదాన శిబిరాలు వారికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఒకరు రక్తం దానం చేయడం వల్ల ఇద్దరు ముగ్గురు ప్రాణాలు కాపాడొచ్చన్నారు. ప్రతి ఒక్కరూ రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ సప్తగిరి మాట్లాడుతూ సుమారు 30 మంది నుంచి రక్తాన్ని సేకరించామన్నారు. ఆపదలో ఉన్నవారికి దీన్ని అందిస్తామన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - కరప

గురజానపల్లి ఎస్‌పిపి జడ్‌పిపి హై స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు సోషల్ మాస్టారు ఐ. ప్రసాదరావు తయారు చేసిన సోషల్ స్టడీస్ స్టడీ మెటీరియల్ ను ఎం.సాయిమోహన్ గురువారం పంపిణీ చేశారు. రాబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఈ మెటీరియల్ చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. వివి రమణమూర్తి మాస్టారు మాట్లాడుతూ ప్రతి ఏడూ రెండు విడతలుగా సోషల్ స్టడీస్ స్టడీ మెటీరియల్ ను అందిస్తున్నామని తెలిపారు. ప్రసాదరావు మాస్టారు 58వ జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు ఉపాధ్యాయులు తెలిపారు.

యానాం వార్తలు

దరఖాస్తు పత్రాలు అందిస్తున్న ఆర్ఎఒ

రాయితీ యంత్రాల కొనుగోలు కోసం దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలోని రైతులందరికి రాయితీపై వ్యవసాయ యంత్రాలు కొనుగోలుకు ఆహ్వానిస్తున్నట్లు వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గణేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్ఎఒ మునిస్వామి రైతులకు దరఖాస్తులు పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు రాయితీపై ట్రాక్టర్, పవర్ టిల్లర్, వరి ఉడ్పు యంత్రం, రోటోవేటర్, డ్రోన్, వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్ ద్వారా పనిచేసే యంత్రాలు రాయితీపై కొనుగోలు చేసుకోవచ్చన్నారు. ఈనెల 27వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు పూర్తిచేసిన దరఖాస్తును కార్యాలయంలో అందజేయాలన్నారు. https://agrimachinery.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

ట్రోఫీ అందుకుంటున్న విజేత జట్టు

క్రికెట్ టోర్నీ విజేత సి సోల్జర్స్

కొల్లు వర్మ, రేవు భయ్యా చౌదరి జ్ఞాపకార్థం టి10 మెమోరియల్ క్రికెట్ టోర్నీ విజేతగా సి సోల్జర్స్ జట్టు నిలిచింది. మెట్టకూరు ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో ఈ పోటీలు జరిగాయి. నిర్వాహకులు కె.రోహిత్, సురేష్, నిఖిల్, దత్తు, సాయి మణిశ్వరావు, మూడు రోజులపాటు నిర్వహించిన క్రికెట్ టోర్నీలో 14 జట్టు పోటీపడ్డాయన్నారు. కెవిఆర్ కనకాలపేట జట్టు, సి సోల్జర్స్ మధ్య ఫైనల్ జరిగింది. సి సోల్జర్స్ జట్టు విజేతగా నిలిచింది. అనంతరం ఎస్ఎ శేరు సూరకాల, ఎపిఎసి కమిటీ ప్రకాశ్, సావిత్రి నగర్ యువత అధ్యక్షులు మల్లాడి రాజు చేతుల మీదుగా విజేతలకు ట్రోఫీ అందించారు.

రాణి ఝాన్సీలక్ష్మీబాయికి నివాళి

రాణి ఝాన్సీ లక్ష్మీబాయి వర్ధంతిని గురువారం సమాచార శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ బీచ్ వద్ద ఉన్న ఆమె విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ దిలీప్ గోయల్, సిఐ షణ్ముగం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చెక్కల అరుణకుమార్, కొల్లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సిఎస్ రాజీవ్ వర్మ పర్యటన

పుదుచ్చేరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ వర్మ శుక్రవారం యానాంలో పర్యటించనున్నారు. సిఎస్ పర్యటనకు సంబంధించి ఇప్పటికే ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి అధికారులతో సమావేశమై ఏర్పాట్లు చేశారు. యానాంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించనున్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, EAST GODAVARI DIVISION
Tenders invited from contractors for NIT No.40/2023-24, Dt:15-06-2023 in 3 Districts (Kakinada, East Godavari & Konaseema) for 1 work Est. Cost varies from Rs.38.00 Lakhs. Last date for receipt of tender Dt:27-06-2023 upto 4:00 PM
Note: For Further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact 0884-2378457
Sd/- V.LAKSHMANA REDDY, Executive Engineer, APEWIDC, Kakinada

NOTICE
IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT JUDGE : KAKINADA
O.S. 170/2010; F.D.P. 10/2019
Between:
Nagavarapu Veera Raghavamma @ Vijaya, W/o. Surya Dakshina Murthy, Aged 52 Years, D.No. 21-1-7, Salipeta, Kakinada. ...Petitioner / Plaintiff
and
1) Mummidi Suryanarayana (Died) and 21 Others ...Respondents / Defendants
To,
8) Koppireddi Venkata Rao, S/o. Not Known Aged 51 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
10) Chintam Kanthamma, W/o. Not Known Aged 51 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
11) Ryali Satyanarayana, S/o. Not Known Aged 47 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
12) Padala Nagamani, W/o. Not Known Aged 48 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
13) Kadali Vaikunta Rao, S/o. Not Known Aged 42 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
14) Kadali Ramalakshmi, W/o. Vaikunta Rao Aged 42 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
15) Gajavilli Gangadhara Rao, S/o. Not Known Aged 62 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
16) Gajavilli Subba Lakshmi, W/o. Not Known Aged 54 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
17) Mirthipati Yogeswara Devi, W/o. Not Known Aged 47 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
18) Malisetti Satya Kumar, S/o. Not Known Aged 48 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
19) Gollapalli Venkata Rao, S/o. Not Known Aged 53 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
20) Akinapalli Nagamani, W/o. Not Known Aged 44 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
Please take Notice that the Petitioner / Plaintiff has filed the above F.D.P. No. 10 of 2019 in O.S. No. 170 of 2010 for partition of the suit schedule properties and other relief's in O.S. No. 170 of 2010 and the same is coming for your appearance on 20-06-2023. You are hereby directed to appear before the Hon'ble Court either in person or through Advocate on 20-06-2023 at 10-30 am failing which the matter will be decided in your absence.
(By the order of the Court)
N.V. HAYAGRIVA RAO
Kakinada. Advocate, D.No. 21-1-7
Dt: 15-06-2023 Salipeta, KAKINADA

దావా సమను
మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
O.S. No. 77/2022
Between:
నిమ్మల లక్ష్మీనారాయణ, వగైరాలు -వాదు
మరియు
1. నిమ్మల రామారావు
2. నిమ్మల రామకృష్ణ -ప్రతివాదు
D-1: నిమ్మల రామారావు, S/o. లక్ష్మీనారాయణ, వయస్సు 85 సం॥లు, పురుషుడు, డో.నెం. 1-164, రంగా విగ్రహం ఎదురుగా, రామాలయం వద్ద, కానూరు, పెరవలి మండలం.
D-2: నిమ్మల రామకృష్ణ, S/o. రామారావు, వయస్సు 66 సం॥లు, పురుషుడు, డో.నెం. 1-167, Retd. Teacher, రంగా విగ్రహం ఎదురుగా, రామాలయం వద్ద, కానూరు, పెరవలి మండలం.
పై నెంబరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు దావా సమను పంపినను తప్పించుకొనుచున్నారని కోర్టువారు నమ్మినందున ఈ పేపరు ప్రకటన ద్వారా జారీ చేయుచున్నాము. కావున మీరు ది. 23-6-2023వ తేదీన స్వయముగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై మీ వాదన తెలియపరచవలసినది. సదరు దావా తేదిన మీరు హాజరుకానిచో మీపై ఏకపక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేదీ: 23-06-2023
కె.వి.వి.సత్యనారాయణమూర్తి
తణుకు వాదు తరపు అడ్వకేట్, తణుకు
ది.06-6-23 సెల్: 9866601924

బహిరంగ ప్రకటన
నా క్లయింట్లు అయిన ఓరుగంటి @ వంగవేటి సింధుజ, భర్త: వెంకట సుధీర్, వయస్సు: 30 సం., వృత్తి: గృహిణి, మరియు వంగవేటి వెంకట సుధీర్, తండ్రి: నాగేశ్వర రావు, వయస్సు: 36 సం., వృత్తి: ప్రైవేటు ఉద్యోగి, హైదరాబాద్ నివాసులు... [illegible]
ఎస్.శ్రీనివాస, అడ్వకేట్,
డోర్ నెం. 1-70, చిన్నవీధి, పొలమూరు గ్రామం, రామచంద్రపురం-533238
ఈస్ట్‌గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, సెల్ : 9440020041.